[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] Printed
by K. Padmana[illegible]
[illegible]

శ్రీమతే రామానుజాయనమః

తత్త్వత్రియ సిద్ధాంతము.

శ్రీవరవస్తు వేంకట రంగాచార్య లయ్యావారలుగా రాంధ్రమహీమండనాయమానంబైన విశాఖపత్తనంబున నవతరించి సహజనిరంకుశ ప్రజ్ఞచే సకలశాస్త్రములందు ననర్గళపాండిత్యము సంపాదించి సకల మతమర్మజ్ఞులై యనేకగ్రంథములరచించిపాశ్చాత్య దేశీయులచే మెప్పులుపడసి మనచక్రవర్తిని గారిచే నొసంగబడిన మహామహోపాధ్యాయ బిరుదంబును వహించియు విలసిల్లియుండిరని యందఱకుదెల్లంబెకదా? వారిదౌహిత్రుడను నంతేవాసియునైన నాకువైదిక మతంబుల మర్మంబులనుపదేశించియున్నారు మరియువారు రచించిన యార్షమతసంగ్రహము ముక్తిమార్గసంగ్రహము ఈశ్వర మార్గసంగ్రహము మొదలైనగ్రంథంబులజదివియు గ్రహించియునున్నాడ. వానిననుసరించి తత్త్వత్రియ సిద్ధాంతమనునుపన్యాసమును వ్రాయుచున్నాను

ఈయుపన్యాసము యుక్తిమార్గమున బుద్ధితో యోచించువారి కందఱికిని వినసొంపుగానుండు.

ప్రపంచసృష్టి మొదలు అనాదిగావచ్చెడి[illegible]మె ద్దియులేదనిన యంశ మెల్లరకువిశదమేకదా. ఆవ సృష్టి రానురాను బుద్ధితత్వమభివృద్ధి జెందుచున్నయది. వెనుకటి మతములందు యుక్తిబాధ లున్నయెడ గ్రొత్తగ్రొత్త మతము లేర్పడుచుండును ఇందుకు దృష్టాంతము ప్రతిజంతువునకును నేత్రములకుగిరణము లున్నవనియు ప్రతిపదార్థములోను నాకిరణములుసంబంధించుటచే బదార్థములు కనబడుచున్నవనియు దార్కికాదిసిద్ధాంతము. ప్రతిపదార్థమునకు గిరణములున్నవనియు నవినేత్రగోళముమీద బ్రసరింపగానే పదార్థజ్ఞానము గలుగుచున్నదనియు నిప్పటివారిసిద్ధాంతము. ఇందుకు శ్రీ రామానుజ సిద్ధాంతానుసారంబుగ నీతత్త్వత్రయ వాదులు జ్ఞాన కిరణములు నేత్రరంధ్రముల ద్వారా ప్రసరించి పదార్థములలో సంబంధించుటచే బ్రత్యక్షజ్ఞానము కలుగుచున్నదని చెప్పుచున్నారు. పూర్వ సిద్ధాంత ప్రకారము పదార్థములకిరణములే మన నేత్రగోళములమీద బడుటవలన బదార్థజ్ఞానము కలుగుచున్నదనిన యెడ వస్తువుల దూరత్వ సమీపత్వాదులు గ్రహించుటకు

పపత్తి శ్రీరామానుజ సిద్ధాంతమునందునటె సుబోధ
ముగనుండదు. కావునబ్రితియంశము విమర్శించినతో
అది దేటపడును.

శ్రు॥ నసంధృశేతిష్ఠతిరూపమస్య నచక్షుషా
పశ్యతికశ్చనైనం। హృదామనీషామనసాభి
క్లృప్తోయఏతంవిదురమృతాస్తేభవన్తి.

అర్థము॥ ఈభగవంతునకు దర్శనార్హమైనరూపములే
దు కావునయితని నొకండును నేత్రముచే జూడజాల
డు. భక్తియుక్తమైననిశ్చలమైన మనస్సుచే గల్పింప
బడురూపముగలవాడు ఎవ్వరిట్టివానిగానుపాసించు
చున్నారో వార మృతులగుదురు.

శ్లో॥ పరఃపరాణాంపరమఃపరమాత్మా
త్మసంస్థితః। రూపవర్ణాదినిర్దేశ
2 విశేషణవివర్జితః ॥

అని శ్రీవిష్ణుపురాణము ప్రథమాంశమున రెండవ
యధ్యాయము పండ్రెండవశ్లోకము, దీనియర్థము॥
ఉత్కృష్టవస్తువులకంటె నుత్కృష్టుడు తనకంటెనె
క్కువస్తువు లేని సర్వవ్యాపకుడు తనకుదానేయాధారభూ
తుడు రూపము వర్ణము అనగాబ్రాహ్మణాది వర్ణము

మొదలైన వానిచే నిర్దేశించుటచే విశేషించ టలేః
వాడు అనగారూపవర్ణాదిశూన్యుడు రూపమనగా న
శృతియు వర్ణములనగా దెలుపునలుపు మొదలగునః
నియునర్థః
శ్లో॥ నతేరూపంనచాకారో నాయుధాని
నచాస్పదం। తథాపిపురుషా
కారోభక్తానాంత్వంపరికాశసేయు॥
అర్థము॥ నీకురూపములేదు. ఆకారములేదు ఆయ
ధములులేవు. స్థానములేదు. అయినను బురుషాకా
డుగా భక్తులకు బ్రికాశింపుచున్నావు. అనిజితంతే
శాంచరాత్రిములో జెప్పంబడంలా —
ఇట్లు తైత్తిరీయములోనాదిపురాణములలో నె
టియగు శ్రీవిష్ణుపురాణములోనును జితంతేస్తోత్రిప
లోనును జెప్పబడియున్నది. ఇందుకుబ్రిహ్మసూత్రిప
లు" అరూపవదే వహితత్ప్రధానత్వాత్, తదవ్యక్త
మాహహి, అపిసంరాధనె ప్రత్యక్షానుమానాభ్యాస్
ఇత్యాదులు. కావునరూపాదులు సర్వవ్యాపకుండై
భగవంతునకు నియతములుగావు.
యుక్తికి నిజముగానిలిచెడితత్వములు ప్రకృతి,
వ, పరమాత్మలనిమూడు-వీనినిబోధించు సిద్ధాంత

త్త్వత్రయ సిద్ధాంతమనబడును. ఈసిద్ధాంతము వేద ములో ప్రధానముగా బ్రతిపాదింపబడినది. యుక్తుల చే బాధింపబడనిది.

శ్రు॥ క్షరంప్రధాన మమృతాక్షరంహరః। క్షరా త్మానావీశతే దేవ ఏకః॥ అర్థము-ప్రధానమనగా ప్రకృతి. అది క్షణక్షణము మార్పుగలిగినది- హరుడనగా జీవుడు. ప్రకృతినిదనకు భోగ్యముగా హరించుచున్నం దున హరుడనబడుచున్నాడు. ఆప్రకృతిజీవులను ఒ క్క దేవుడు స్వాధీనముజేసికొనియున్నాడు.

శ్రు॥ ప్రధానక్షేత్రజ్ఞ పతిర్గుణేశః॥ ప్రకృతిజీవులకీ శుడు గుణవంతుడైనయీశ్వరుండు. శ్రు॥ భోక్తాభో గ్యంప్రేరితా రంచమత్వా జుష్టస్తతస్తే నామృతత్వ మేతి॥ ప్రకృతిజీవపరమాత్మలను దెలిసికొనిధ్యానిం చి యందుచేదృప్తుడై ముక్తినొందు.

ఈమూడుతత్త్వములను గనుగొనుటకు బ్రధానములై న ప్రమాణములు మూడు. ప్రత్యక్షము, అనుమాన ము, శబ్దము, తానుస్వయముగా ననుభవించుట ప్ర త్యక్షము. అట్లుకొన్నియంశముల ననుభవించి వాని లన గొన్నియగోచరములైనవానిని సాధించుటయ

నుమానము పర్వతమందు బొగచేనగ్నిని సాధించిన
ట్లు-ఇట్లు తాను తెలిసికొనినదానినొరులకు జెప్పుటశబ్ద
ము. ఈశబ్దమువినియితరులుదీనియర్థమును గ్రహించు
కొందురు గనుక శబ్దమును ప్రమాణము తాననుభ
వించుటకును దానూహించుటకును వాటముగాని
యంశముల విషయమున నిది ముఖ్యమైన ప్రమాణ
ము-ఈశబ్దమందు నమ్మిక లేనివానికి అనగా నీమాటచె
ప్పినవాడు వెఱ్ఱివాడు, శత్రువు, అసత్యవాది, మో
సగాడు నను సంశయ మించుకయు గలిగిన వానికి
ప్రమాణముగానేరదు ఆవాక్యముచెప్పినవాడు తెలి
యనప్పుడును వానియర్థములు యుక్తివిరుద్ధములుగా
నియెడలను నట్టివి ప్రమాణములగుచున్నవి. భగవం
తుని కరుణచే యోగములో మహర్షులకు స్ఫురింపజే
యబడిన వాక్యములు వేదములు. ఇవి ముఖ్యప్రమా
ణములు

వీనిలో ప్రత్యక్షము ముఖ్యప్రమాణముగా గల
ప్రకృతి. అనుమానము ముఖ్య ప్రమాణముగా గ
వాడు జీవాత్మ. శబ్దప్రమాణము ముఖ్యముగా గ
లవాడు పరమాత్మ. లోకములో మనకుగోచ మ

చున్న దంతయు బ్రకృతియె కావున నది ప్రత్యక్షసిద్ధము.
జీవాత్మ తనకుదాను గోచరుడగుచున్నను ననాది
డగు నీశరీర సంబంధముచే నట్టి ప్రకృతికన్న దాను
వేఱని వివేకింపశక్తి లేకున్నయది కావుననను మాగళ
బ్ద ప్రమాణములలో దేనిచేనైన దెలిసికొన వలయు
ను. వానిలో ననుమానము ముఖ్యము ఎట్లనగా దేహ
ముకన్న నాత్మ వేఱుగాకున్నయెడ బాల్యమున నను
ధవించిన వానినన్నిటిని జ్ఞాపక ముంచుకొనువాడెవ
డు ఇదిగాక చూడవలెనన్నప్పుడు చూచుటయు విన
దలంచినప్పుడు వినుటయు చేయవలెనన్నప్పుడు చేయు
టయు మొదలగువానికి గర్త యెవడు వాయించువా
డులేనిచో వాద్యము మోగనట్లు జీవాత్మ లేనియెడల
పస్తిష్కములో జ్ఞానశక్తియు గలుగనేరదు. ఏకగ
ర్భజనితులలోనె యొకడు బుద్ధిమంతుడగుటయు నొ
డు బుద్ధిహీనుడగుటయు నొకడైశ్వర్యవంతుడగుట
యు నొకడు దరిద్రుడగుటయు చదువుకొనినను నొకడు
ద్యావంతుడగుటయు నొకడు విద్యావిహీనుడగుట
యు నితారతమ్యములు వారివారికర్మ తారతమ్యము
బట్టి కాని వేఱుకారణము చేగానేరదు. కర్మములక

గా జీవుల పూర్వజన్మమునందలి యనుభవములయొ
క్క వాసనలు అనగా సంస్కారములు వానిననుసరిం
చినఫలముల ననుభవించుటకు దగినశరీరములనే మర
లబరిగ్రహించును- శరీరములు నశించునవి కావుననా
త్మయొకడు స్థిరుడుగానుండవలెను.

ప్రతివస్తువునకు స్వరూపనాశములేదు- ఆకృతుల
కు వేలువేలుమార్పులు గల్గుచుండును అవియేనాశ
మనంబడును ఇదియె రామానుజులవారిసిద్ధాంతము
ప్రకృతిశాస్త్రములోనును నిట్టుల నేనిష్కర్షింపబడినది

శబ్దప్రమాణము అనగా వేదము ముఖ్యప్రమా
ణముగా గలవాడు పరమాత్మ. ఇందుకనుమానప్ర
మాణము సహకారియైయుండును ఎటులన అణుప్ర
మాణమగు మఱ్ఱివిత్తనమునుండిగొప్పవృక్షము గల
గుచున్నది. స్వల్పబీజమాత్రము స్త్రీగర్భమునబడి
ద్వస్తుస్త్రులో విచిత్రతరమగు మానవశరీరమేర్పడుచు
న్నది తనలోజనగుచు సూర్యునిచుట్టుభూమియుభూ
మిచుట్టు చంద్రుడును సరిగా నాయాకాలములకుజ్యో
వచ్చుచుయువరుసతప్పకయుత్తరాయణ దక్షిణాయ
ములును రాత్రి పగళ్ళును ఏర్పడుచున్నవి. వేసవి

పోలె శీతకాలములు నాలుగేసి మాసములయిన
తోడనే చెప్పి పంపినట్లు వచ్చుచున్నవి. ఇట్టియనే
కముతైన విచిత్ర సృష్టులతో నిండియున్న యీ ప్ర
పంచములో, పృథివ్యాది గోళంబులచే తిన పదార్థ
ములగుటచే నట్లులెక్కకునరిగా నొకదానినొకటి త
గిలకుండ నతివేగముతో నెట్లుతిరుగుచున్నవి. అచేత
నములగుపరమాణువులన్నియుసంఘీభవించియిట్టిగో
ళాకార మేర్పడుటకెట్లువీలగును. గావునవీయణువుల
నుచేర్చి గోళములుజేయువాడును నట్టిగోళములనసం
తములుగ సృజించువాడును సృజించియొకదానినొక
టియనుసరించునట్లు కాలనిర్ణయమున ద్రిప్పువాడును
నాగోళములయందు నానావిధములగు జంతువులను
వానివాని కర్మానుగుణంబుగ బుట్టించువాడును నొక
డుండి తీరవలయునని నిశ్చయింపవలయును గావు న
త్యాది తర్కములను సహాయముగా చేసికొని పూర్వ
రమాస్త్రను శబ్దప్రమాణము సాధించుచున్నయవి.
ఇట్టిశబ్దప్రమాణమునకు ప్రత్యక్ష బాధితము గాని యు
క్తిబాధితముగాని కల్గినచో నన్యథాంతరము వర్ణించిరా
త్పర్య భేదమును గల్పించుకొనవలసి యుండును అట్టిక

ఖ ము లెయర్థ వాదము లు పంచతంత్రాదులలో నీతి
ధనై జంతువులు మానవులవలె వ్యవహరించినట్లు
ప్పబడియున్న రీతిని వేదములలోనుకు నింద్రియము
ను బ్రాణవాయువును దమలోనెవరు గొప్పవారని
వాదపడినట్లును సోమలతను గాయత్రి తెచ్చినట్లు
వాంవలుమాటలాడుకొనినట్లును ఇత్యాదికథలు తత్
బోధనార్థమై చెప్పబడియున్నవి వానిలో బ్రత్యక్షవి
ధము స్పష్టమేగదా;

యుక్తి విరోధము లెట్టివియన- ఉపనిషత్తులలో
ర్చిరాదిమార్గము ప్రతిపాదింబడియున్నది. అనగా
క్తి పొందువారు యామార్గముననే వైకుంఠమునకు
నసియు నామార్గములో సూర్యుని పిమ్మట జంద్రు
తెందునని చెప్పబడియున్నది. అటులనే విష్ణుపురా
ములో గూడ సూర్యునికన్న జంద్రుడు మీది వాడ
యు పెద్ద గ్రహమనియు వ్రాయబడి యున్నది. పు
ర్వులిట్లనే వ్రాసి యున్నారు. ఆర్యభట సిద్ధ
త ప్రకారమును భాస్కరాచార్య సిద్ధాన్త ప్రకా
మును యూరపు దేశీయుల భూగోళ శాస్త్ర ప్ర
రమును జంద్రుడు సూర్యుని కంటె భూమికి దగిర

పై భూమిని అట్టుచున్నట్లును భూమి కంటె [illegible]న్న గోళమనియును చెప్పబడియున్నది. ఇందుకు సూర్యచంద్ర గ్రహణములే సాధకములు చంద్రుడు సూర్యునికంటె చిన్నవాడనుటను కంకణగ్రహణమే వెల్లి చేయుచున్నది. కంకణగ్రహణమనగా సూర్యునకు సరిగా జంద్రుడు వచ్చినపుడు సూర్యునియొక్క చు భాగములు ప్రకాశమానములై మధ్యను జంద్రు నాచ్ఛాదించిన సూర్యభాగమునకు ప్రకాశములేనందు జుట్టు ప్రకాశభాగము కంకణమువలె వలయముగా కన్పడినందున కంకణ గ్రహణ మనబడుచున్నది. ఇవి దుర్బిణియు దూరగ్రాహియను యంత్రముచే ప్రత్యక్షముగా కనుగొనవచ్చును భూమిసూర్యునిచుట్టును దిరు గక స్థిరముగనున్న యెడ నయనములు వేసవి మొదల గు కాలభేదములు నెట్లేర్పడును. ఇప్పటివిమర్శకులెవ్వరును సూర్యునిపైని జంద్రుడున్నాడని చెప్పిన నమ్మక పోవుటయేగాక మిగుల నగుదురు.

కావున నర్చిరాదిమార్గమున ముక్తికేగుపురుషుడు సూర్యునకుపైని జంద్రుని బొందుననుటకు భావమేమనగా బృహదారణ్యకములోను చ్ఛాందోగ్యోపనిష

ర్యులోపు జెప్పబడిన యర్చిరాదిలో మొదట నర్చిస్సు
ను బిమ్మట నహస్సును పిమ్మట శుక్లపక్షమును దరువాతన
ుత్తరాయణకాలమును దరువాత సంవత్సరమును న
ట్టిపైని యాదిత్యుని ననంతరము చంద్రుని బొందుచు
నీరీతిని బ్రహ్మలోకము బోవుచున్నాడని చెప్పబడియున్నది వీని
లో నుదాహరింపబడిన కాలములు మార్గములుగానం
దున వేదాంతులాయా కాలాభిమాని దేవతలను
మార్గమధ్యమున గలియుచున్నాడని చెప్పుదురు అం
దువలన సేమిబాళము పలాగునను శబ్దమునకు వేఱ్ఱ
ర్థమును జేయవలసియున్నది. సంవత్సరమున కంత
యు నభిమానించు దేవత యందులోని భాగమైన
యూయమాసములకుగూడ దానే దేవతగాదా- ఇట్టు
లనే యుత్తరాయణమున శుక్లపక్షము, శుక్లపక్షము
లో దినము జేరినదిగదా! ఇట్లు దేవతలనొప్పకొని
నప్పుడు ననంతములగు నిమిషములకును క్షణములకు
గూడ నొక్కొకరు దేవతలు నుందురుకాబో
లు! కాలమంతయు గారకుడు [illegible] పరమాత్మయుం
డగా నిండదు దేవతల నొప్ప [illegible] మమిముక్తము
గానున్నను [illegible] యర్చిరాయ మేమి.గా-

ముక్తికై పరమాత్మను ధ్యానించువానిజ్ఞానాభివృద్ధియొక్క తారతమ్యమిట్లు వర్ణింపబడినది. అర్చిస్సనగా జ్వాల. మొదట చిన్నజ్వాలవలెవానికి జ్ఞానప్రకాశము స్వల్పముగా గలుగుననియు నటుపిమ్మట నొకపగటివెల్తురంత ప్రకాశముగలుగుననియు, నటుపైనిశుక్లపక్షపునాటివెల్తురంతయు దరువాత నుత్తరాయణపు వెల్తురంతయు నటుతరువాత సంవత్సరపువెల్తురంతయును బిదపసూర్యునిప్రకాశమంత జ్ఞానాభివృద్ధియు ము గల్గును. అట్టిజ్ఞానప్రకాశమువలనగలుగు నానందమును జంద్రుడుగానూపించిరి- కావున సూర్యునిపైని జంద్రుని బొందుచున్నాడనగ జ్ఞానప్రకాశమువలన నానందమును బొందుచున్నాడని యాయుపనిషత్తులభావము. ఆచంద్రునితరువాత వైద్యుతుడను నమానవపురుషుడు ముక్తపురుషులను బ్రహ్మమును జేర్చునన్నందునకు భావమేమన జ్ఞానప్రకాశమువలన నానందము . . .యుండగా వైద్యుతుడు-సర్వప్రకాశకుడైనట్టి . . . . . .పురుషుడు- (మానవుడుకాని పరమపురుషుండు . . . . .రమొసంగి (బ్రహ్మానుభవము . . . . .యును- ముక్తినొసంగునని భావము

శాన నర్చిరాదిమార్గమని యొకమార్గము గాదనియు
జ్ఞానాభివృద్ధినినర్శించినదనియు తెలియవచ్చుచున్నది
ఇది ముక్తిమార్గసంగ్రహమ్ములో సూచింపబడినది- దీ
నికి బ్రతిమైన ధూమాదిమార్గమును నిట్లనే కనుగొన
వలయును. అచ్చట నజ్ఞానాభివృద్ధిగా వర్ణింపబడినది
ఈ యర్చిరాదిక్రమమున వైకుంఠలోకముం జెందు
దనియు నది మన శిరస్సునకుపైగా నూర్ధ్వలోకమై
యున్నదనియు నచ్చటను నిక్కడి వలెనె నగరమం
టప గోపుర ప్రాకారాదు లున్నవనియు విష్ణు మూ
ర్తి శ్రీదేవి భూదేవి నీళాదేవి మొదలైన పరిజనసం
ఘముతో నాస్థానములో శేషశయ్యపై నిగూర్చుం
డియున్నాడనియు వైష్ణవులు చెప్పుచున్నారు శైవు
లు కైలాసలోకమును వర్ణించియున్నారు. ఒకరిమ
తె మొకరికిబొందక కలహములలో నెక్కుమంది మడి
సిరి. వీరికి దగినట్లు పురాణములు గూడ కల్పితములగు
టయేకాక పరస్పరవిరుద్ధములై యున్నవి. శ్రుతులలో
మను॥ నబ్రహ్మానేశానః" ॥ శివపవకేవలమ్" అనివిరో
ధాభాసములుగా గొన్నివాక్యములున్నవి. వీనిని బు
చ్చుకొని యింతమట్టును బరస్పరవైరము లభివృద్ధిసొం

దెను. ప్రకృతిశాస్త్రములును వానికిదగినయంత్రసాధ
నములును బూర్ణముగానున్న యీకాలములోనను
మతవిరోధములు నశింపనియెడ పూర్వము చెప్పవే
ల- మహాత్ములకు యోగశక్తి యుండుటచె వారలుప
దేశించిన వేదములు ప్రకృతి శాస్త్రముల కనుగుణ
ములయియే యున్నవి వాని యర్థములును ననుకూ
లముగా వచింపదగియె యున్నవి. శ్రుతులలో గాని
పురాణములలోగాని యుక్తులకు విరోధముండిన యు
క్తి తొలగింపవలదు గాని వాక్యములను ప్రక్షిప్త
ములుగానే యెంచవలెను. అవి యోగశక్తిగల మ
హాత్ములచే రచింపబడనివిగానే రూఢిగా నెంచవల
యును. ఒక ప్రదేశమునకు నానావిధమార్గములు
న్నట్లు దుర్వాసనలన్నియు నిశ్శేషముగా తొలగిన
తమానందము నొందుటకై యనేకమార్గములు కల్పి
తములై యున్నవి.

ఇట్లుగాక శ్రీ వైకుంఠమను నగరంబున్న దొక
రది మన కేవైపున నున్నది. మన శిష్యునకు పైగా
నున్నదని చెప్పినచో రాత్రివేళ భూమి తలక్రిందైనం
దున దీనికి చెప్పిన దిక్కుమారిపోయినది భూమి

సూర్యుఁ డెప్పుడు నున్నాడో యా దిక్కున నున్నదే
ని వర్ణించిరి కేని సూర్యుని చుట్టును భూమి తిరు
గుటచే నుత్తరాయణ దక్షిణాయనములు గలుగుచు
న్నవి. అప్పుడు భూమికి సూర్యుడున్న దిక్కది యని
యేర్పడ లేదు. దిక్కే యేర్పడనిచో నాలోకము
నందలి తోటలు శుకశారికాది పక్షులు స్వర్ణమ
య ప్రాకారములు మన శరీరములవలె హస్తపాదా
దులతో నున్న శరీరములు నదీ తటాకాదులు నెట్లు
సిద్ధించును. మనమిట్టివాసనలతో నున్నవారముగాన
వచ్చుటను నిట్లనే పదార్థము లున్నవని మన బోధ
కు ధ్యానార్థమై పురాణములలో గల్పింపబడి
నవి కావుననే శ్రీ భాష్యములో రామానుజుల వారు
"పరం జైమినిర్ముఖ్యత్వాత్" అను సూత్రము యొ
క్క వ్యాఖ్యానమున "స్వేచ్ఛాపరికల్పితాః స్వాసా
ధారణాః అప్రాకృతాశ్చ లోకాః సాత్వంతాయన సం
తి' అని సెలవిచ్చిరి.

ఆ కల్పనలలో గొన్ని రూపక సిద్ధాంతములు బుద్ధి
కుగుల పరనముగానుండును. ఎట్లనగా సంస్కృత భా
షలో గొన్ని శబ్దములు పుంలింగములుగాను గొన్ని

స్త్రీలింగములుగాను నుండుటంబట్టి వాని యర్థములు పరస్పరము దంపతులుగా బురాణములలో గల్పింప బడియున్నవి. —దృష్టాంతము, విష్ణుపురాణములో నధర్మము బ్రహ్మావలన నురయందు బుట్టింపబడినదని యునాయధర్మముయొక్క భార్యహింసయనియు హింసకు కుమారుడనృతమనియు, ననృతము యొక్క కుమారుడు భయమనియు నిట్లుగా జెప్పబడినది. అటువలెనే విష్ణువునకు లక్ష్మియు భూమియు నీళయు భార్యలుగావర్ణింపబడెను- భార్యయనగా స్వాధీనమైనది లక్ష్మియనగా నైశ్వర్యశక్తి. అనగా నీశ్వరత్వాసాధారణ నిర్వాహకములైన కల్యాణగుణాదులు. భూమి యనగా ప్రకృతి నీళయనగా నవిద్య ఆదిశేషుడనగా నాకాశము. దానికంతములేదుగాన ననంతుడని పేరు మనము చూచుచున్న పదార్థములను భగవంతునకు నవయవములుగావర్ణించిరి. ఇందుకుశ్రుతి-"ద్యౌర్మూర్ధా చక్షుషీచంద్రసూర్యౌ,, ఇత్యాద్యుపనిషద్వాక్యములును బ్రమాణములు ఊర్ధ్వలోకము శిరస్సునకు గిరీటము గాను, చంద్రసూర్యులు నేత్రములుగాను నంతరిక్షము మధ్య ప్రదేశముగాను, భూమి పాదము

లుగాను వర్ణింపబడినది. ఇట్టియశయావములతో విష్ణు మూర్తి యాయాకాశమునకు నడుమనుండుటచే నా దిశేషునియధ్యగుడు విష్ణువున్నాడనియు వర్ణించిరి.

వేదములనే గరుత్మంతునిగా వర్ణించి యందులో బ్రతిపా ద్యమైనందున వానికి వాహనముగా వర్ణించిరి ఇందు కు ప్రమాణ - సుపర్ణోసి గరుత్మాన్ త్రివృత్తే శిరో గాయ త్రంచక్షుస్తోమ ఆత్మా సామతే తనూర్వామదేవ్యం బృ హద్రథంతరే పక్షౌ యజ్ఞాయజ్ఞియం పుచ్ఛం ఛందాంసి అంగాని ధిష్ణ్యాశఫా యజూంషి నామ సుపర్ణోసి గరుత్మాన్ దివంగచ్ఛ సువఃపత, అని.

ముఖ్యముగా పురాణాదులలో ముఖ్యాతిక భా వము రూపకము చేయని స్పష్టముగా నన్నవాక్యాను అ ట్టివాక్యానల్ల నానాటికి నిటువలవారిలో నా భావములు పెరిగినవివాయి నిజమని నమ్ముచున్నారు- పాపముల నాశనమునకొరకు యజ్ఞాదులను విధించి దానియు ద్ధమనిపుట్టుటకై స్వర్గలో కాదులున్నవని యెట్లుః మిక్కఫుట్టించిరో భక్తి యభివృద్ధి జేయుటకై వైకుం ఠాది లోకములున్నవని తత్త్వజ్ఞులప్పుడాదులకు నష్ ట ము బుట్టించుటకై వర్ణించిరి కాలక్రమమున నషి

కళు బలమానెను

భగవంతునకు వస్త్రభూషణాదులును విష్ణుపురా
ణములో ద్వితీయాంశములో నిరువదిరెండవ యధ్యా
యమున నరువది యెనిమిదవ శ్లోకము మొదలు డెబ్బ
ది యైదవశ్లోకము వఱకు వర్ణింపబడినవి. వాని
లో జీవుడు భగవంతునకు కౌస్తుభమణి స్థానీయుడని
యు ప్రకృతి శ్రీవత్సమనియు, బుద్ధితత్త్వము గదయ
నియు తామసాహంకారము రాజసాహంకారము శం
ఖము శార్ఙ్గమనియు మనస్సు చక్రమనియు భూతసం
ఘము వైజయంతీమాలయనియు నింద్రియములు బా
ణములని [illegible] ఖడ్గము అవిద్య దానివరయని
[illegible] తో [illegible]
[illegible] ము [illegible]
[illegible]
[illegible] ము [illegible]
[illegible]
[illegible]
[illegible] ములో [illegible]
[illegible]

తుడు ప్రత్యక్ష గోచరుడగుచున్నాడని చెప్పుదురు. ఇట్టిధ్యాన మభివృద్ధి జెందినయెడల నితర వాంఛలందు మనసెంతమాత్రము వెళ్ళదు క్రమముగ నిశ్శేషము గానశించి పోవును.

ఇట్టిధ్యానమునకు భగవదంశసంభూతులైన రామ కృష్ణాదులరూపంబులు ముఖ్యంబులు. ఈధ్యానము మిక్కిలి సులభముగా కుదురుటకై యాలయములలో సర్చావిగ్రహములు ప్రతిష్ఠింపబడి యున్నవి. ఉపాసకుని ధ్యానమహిమచే భగవంతుడచ్చట విశేషసన్నిధానము సంకల్పించును అనగా నాస్థలములకు వచ్చి వందనపూజనాదికములు చేసినవారియిష్టములను భగవంతుడొసంగుచుండును. అందుచేనచ్చట విశ్వాస మభివృద్ధియై భక్తి పెరిగిన యెడ నీసంసార మందలి యితరవాసనలన్నియు గ్రమముగా దగ్గను.

ఈలోకమునందు సగుణోపాసన జేయువానికి ముక్తి దశలో సగుణానుభవమును కేవలతత్త్వత్రయోపాసకునికి దత్త్వత్రయానుభవ రూపకైవల్యంబును లభించును. శ్రు॥ "యథాక్రతురస్మిన్లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి" అని యెట్టియుపాసనజేయు

వానికి ముక్తిలో సత్క్రియనుభవము గల్గునని యర్థము. ఈ యంశములు ముక్తి సంగ్రహములోను ఈశ్వర సంగ్రహములోను, వివరింపబడెను, ధ్యానమువలన కర్మవాసనలు నిశ్శేషముగా నడగిన పైని ముక్తిగలుగును. ఆ ముక్తినెందునప్పుడు భగవత్కృప యావశ్యకముగాన దానిని విరజానదియని రూపించిరి. ప్రకృతికిని ముక్తికిని నది సరిహద్దుగా వేదాంతులు చెప్పుచున్నారుగదా కావున విరజయనగా రజస్సులేనిది. అట్టి నిష్కళంకమైన భగవంతుని దయను నదిగావర్ణించిరి. కరుణాప్రవాహమని వచనక కలదుగదా; నదిపుట్టినచోటనుండి మనయొద్ద ప్రవహించినట్లు సామ్యమునుబట్టి నదిగానది. దానిలో మునుగుటయనగా మగ్నుడగుట- ఇత్యాదులూహించుకొనవలెను.

ఇట్టి ధ్యానము నిర్విఘ్నముగా గలుగవలెనని భగవంతుని ప్రార్థింపుచు శరణాగతిజేయుట ప్రపత్తి దీనిని యంగప్రపత్తియని వాడుదురు.

స్వతంత్రప్రపత్తిని మోక్షసాధనమనియు ప్రపన్నునకీ శరీరావసానమందె ముక్తియనియు భగవత్

తు డంజలి మాత్రమునకే ముక్తి నొసంగుననియు నామ సంకీర్తనమునకే ముక్తి నొసంగుననియు జెప్పు మాటలన్నియు నాతనిదయను వర్ణించెడి యతిశయోక్తులు. కావున నేము చిహ్నములు [illegible] కృష్ణునా రిపాదములమీఁదబడి ముక్తి గోరినందుకు జన్మాంతరమునగాని యీజన్మమునఁ గలుగదని సెలవిచ్చిరి. ఇంకను నాతనికి గర్మవాసన లుండిపోయినందున నప్పుడు లభింపలేదు. గాన నన్నిజన్మంబులకైన నీ కర్మవాసనలు నిశ్శేషముగా నశించినగాని ముక్తి రా లేరదు మనము మరల జన్మము నెత్తుచుండుటకు నవినాని త్తములు. ఆవిస్తపసులకు [illegible] ప్రయాస [illegible] జేయక కొంచెము పంచసంస్కారములు [illegible] బాహ్యచిహ్నములే ముక్తి నొసగము [illegible] చున్నారు సత్ప్రవర్తన [illegible] ప్రపత్తివలన ముక్తి గలుగ [illegible]

భగవంతునకు నీప్రకృతి [illegible] వేదములో నంతర్యామి బ్రహ్మ [illegible] యస్యాత్మా ధిపి శరీరమిత్యాదివాక్యములు [illegible] మిక్కుచుతంత్రమే యట్టి [illegible]

సూక్ష్మమైన జీవుడు తనసంకల్పద్వారా శరీరమునెట్లు నడిపించుచున్నాడో యారీతినే భగవంతుడు తనసంకల్పమాత్రమున బ్రపంచమును నడిపించుచున్నాడు. ఈపూర్ణ సామ్యమునుబట్టి ప్రపంచమంతయు భగవంతునికి శరీరమనిరి వేదముననర్ధము అంతటనునున్నది యున్నటుల జెప్పువాటము గాదు- ఉపనిషత్తులలోనొకచోట అనగా ఛాందోగ్యములో మూడవప్రపాఠకములో పంచాశ్మినవఖండములో ‹‹ తేఅండకపాలె రజతంచసువర్ణంచా భవతాంతద్యద్రజతం సేయంపృధివీ యత్సువర్ణగ్ ంసాద్యాః అనువాక్యములో నీబ్రహ్మాండమునకు వెండి బంగారములతో పైకప్పు క్రిందికప్పు నున్నవని చెప్పబడినది వెండియనునది భూమియనియు బంగారమనునది యంతరిక్షమనియు వెంటనే వివరింపబడినది- ఆవివరణవాక్యము లేనిచో మోసపోదుముగదా. కావున సర్వశాఖాప్రత్యయన్యాయమున నన్నిచోట్ల నున్నవాక్యములను నేకీభవింపజేసికొని తాత్పర్యము వర్ణింపదగినది

కాగా దేలినసిద్ధాంతము లెవ్వియన—ప్రకృతిపరమాత్మలు ప్రత్యేకించి వెవ్వేఱు స్వభావ

ములతో నున్నవనియు బరమాత్మ యంతట వ
చి యున్నాడనియు జీవాత్మల స్వరూపు
సంఖ్యాతులై యంతటనున్నారనియు బ్రకృతియొ
పరమాణువులును నసంఖ్యాతములై యంతట
వనియు, బ్రకృతిస్వరూప పరిణామము గలది.
డు స్వభావపరిణామము గలవాడు. దీపమునక
లె ని జు స్వరూపుడై వయాజీవునకు జ్ఞానప్ర
ట్టుకొని యుండుననియు నాజ్ఞానమునకు సంకో
నములు గలిగియుండుటచే బంధమోక్ష వ్య
నియు బరమాత్మ సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు
కల్యాణగుణాకరుడు, హేయప్రత్యనీకుడు,
కల్పుడు, అతని సంకల్పముచే సృష్టిస్థితి సంహ
ల జరుగుచుండుననియు నొక్కడే దేవుడుగ
వేర దేవతలు లేరు. వేరే యతనికొక స్థలమ
యు నీ జీవాత్మలనాది కర్మ వాసనలచే క
ణంబుగ. శరీరములను భగవత్సంకల్పా య
బరిగ్రహించుచున్నారనియు. ఇట్లు ల ననేక
లననాదిగ సంసారదుఃఖము ననుభవించుచ
యు—కావున నీ సంసారము దొలగించుట

సనలనుబోగొట్టుకొనుటకై చిత్తశుద్ధికై భగవంతు నంచిరూపము నుగల్పించుకొని యారూపమునైన లేక కేవల తత్త్వత్రయస్వరూపమునైనను ననవరతావన జేయుచు చిత్తమందేకాగ్రత గలిగి శబ్దాదియ రుచి నొక్కొక్కటిగా నశింపజేసికొనుచు గార్ధాదులను నిర్మూలము జేసికొనుచు సదాచారకులై యింద్రియములను స్వాధీనము జేసికొనుచు [illegible]కై భగవత్కథలను వినుచు [illegible] [illegible] జ్ఞాపకములైన రూపములను ధ్యానము [illegible] సదా [illegible] భగవంతుని శరణాగతి జే[illegible] క్రమక్రమముగా వాంఛలను దొలగించుకొ[illegible]డీ జన్మమందైనను లేక మరు జన్మమునందైనను తత్ప్రాప చేదప్పక ముక్తి నొందును. అనగా నిశ్శేగా గర్భవాసనలు బోవలయు ననుట.

సహా కల్యాణ [illegible] భగవద్గీతలలో [illegible] ముక్తి [illegible] [illegible] వానికా [illegible] వ్యర్థ నేరదు. క్రమక్రమముగా [illegible]దును.

సమాప్తము.

[illegible]angaraya V.lass Printed by K. Padmana-Patnayaak, Bobili 1906.